# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ 20.01.2025 | 24 క్యారెట్లు 89,785.00 | కిలో వెండి 97,997.00 | 30°C | సంపుటి:3 సంచిక:89

www.vishalabharati.com




## కొమురవెల్లి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- భారీగా తరలివస్తున్న భక్తులు
- రెండున్నర నెలల పాటు నిర్వహణ
- ఉగాదికి ముందు ఆదివారంతో ముగింపు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏటా సంక్రాంతి పండగ తర్వాత వచ్చే మొదటి ఆదివారం నుంచి మొదలయ్యే ఉత్సవాలు రెండున్నర నెలల పాటు జరుగుతాయి. ఉగాది పండగకు ముందు వచ్చే ఆదివారం అర్ధరాత్రి తర్వాత నిర్వహించే అగ్నిగుండం కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. మొదటి వారాన్ని 'పట్నం వారం'గా పిలుస్తారు. శనివారం సాయంత్రమే

..మిగతా 2 లో

## కమిషన్లు ఇస్తేనే బిల్లులు

- 7 నుంచి 10 శాతం వసూలు
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపునూ ఎవరూ ఆపలేరు
- పేదల ఇళ్ల జోలికొస్తే ఊరుకోం
- ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

నా రాజకీయ జీవితంలో ఇంత అసమర్థ, అవినీతి ప్రభుత్వాన్ని చూడలేదని, ఆర్థిక శాఖలో కమిషన్ లేకుండా ఒక్క బిల్లు మంజూరు చేయడం లేదన్నారు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్. 7 నుంచి 10 శాతం కమిషన్ లేనిదే చిన్న బిల్లు కూడా ఇవ్వడం లేదని, ఇళ్లలో ఉండే వాళ్ళు కూడా దుకాణాలు ఓపెన్ చేశారన్నారు. మళ్లీ దొరుకుతదొ దొరకదొ అన్నట్లు దోచుకుంటున్న ప్రభుత్వం ఇది అని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో

..మిగతా 2 లో

## హైదరాబాద్‌లో.. కొత్త ఐటీ పార్క్

### రూ.450 కోట్లతో నిర్మాణం

- సింగపూర్ కంపెనీ క్యాపిటల్ ల్యాండ్ ప్రకటన
- ఈ సంస్థకు హైదరాబాద్‌లో ఇప్పటికే 3 యూనిట్లు
- సీఎం రేవంత్‌రెడ్డితో చర్చల అనంతరం ప్రకటన
- ముగిసిన సీఎం సింగపూర్ పర్యటన
- రాష్ట్రానికి రూ.3,950 కోట్ల పెట్టుబడులు
- నేడు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు రేవంత్ బృందం
- ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సుకు హాజరు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో రూ.450 కోట్ల పెట్టుబడులకు 'క్యాపిటల్యాండ్' కంపెనీ ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో అత్యాధునిక ఐటీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సింగపూర్‌లో ఆదివారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో కంపెనీ ఈ నిర్ణయం ప్రకటించింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పెట్టుబడుల ప్రచార శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, సీఎంవో స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, క్యాపిటల్యాండ్ తరఫున ఇండియా ట్రస్ట్ మేనేజ్‌మెంట్ సీఈవో గౌరీశంకర్ నాగభూషణం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతాని తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సింగపూర్ పర్యటనలో ఇదొక ముందడుగుగా ప్రభుత్వం పేర్కొంది. "సింగపూర్ కేంద్రంగా విస్తరించిన ఈ కంపెనీ ప్రపంచ స్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటి. హైదరాబాద్‌లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను

..మిగతా 2 లో



## తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి

- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లది అవినీతి పాలన
- అవినీతి కేసులతో బీఆర్ఎస్ తంటాలు
- సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్
- ఆరు గ్యారెంటీలు ఇచ్చాకే రాహుల్ రాష్ట్రానికి రావాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

2 లో

## గ్రామ సభల్లోనే లబ్ధిదారుల ఎంపిక

### అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు

- ఎలాంటి అపోహలూ అవసరం లేదు
- కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో నేటి (సోమవారం) నుంచి గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటికి అధికారులే వచ్చి సంక్షేమ పథకాలను అందజేస్తారని, ఈ నెల 26 నుంచి సంక్షేమ పథకాలు అమలవుతాయని తెలిపారు. ఆదివారం ఆయన ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకం ద్వారా

..మిగతా 2 లో



## కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం

### పేలిన ఎల్పీజీ సిలిండర్..18 గుడారాలు దగ్ధం

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎల్పీజీ సిలిండర్ పేలడంతో సెక్టార్ 19లో మంటలు చెలరేగి 18 గుడారాలు ఆహుతైనట్టు అధికారులు తెలిపారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. నల్లటి దట్టమైన పొగలు అలుముకోవడంతో అఖాడాల సమీపంలో భయాందోళన నెలకొంది. సాయంత్రం 4 గంటలకు మంటలు అంటుకోగా

..మిగతా 2 లో



## ఖో ఖో విశ్వవిజేతగా భారత్

- ప్రపంచ కప్ గెలిచిన మహిళల, పురుషుల జట్లు
- అదరగొట్టిన అమ్మాయిలు, అబ్బాయిలు


విశాలభారతి, నేషనల్ బ్యూరో:

తొలిసారి జరిగిన ఖో ఖో ప్రపంచకప్ టోర్నీలో ఇండియా జట్లు అద్భుతం చేశాయి. భారత పురుషుల, మహిళల జట్లు విశ్వవిజేతలుగా నిలిచాయి. ఫస్ట్ వరల్డ్ కప్ టోర్నీలో టైటిల్స్ కైవసం చేసుకున్నాయి. నేడు (జనవరి 19) న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియం వేదికగా జరిగిన ఖో ఖో ప్రపంచకప్ 2025 తుదిపోరులో ఇండియా

..మిగతా 2 లో

## 10 లక్షల మందికే ఆత్మీయ భరోసా

- పంచాయతీరాజ్ శాఖ ప్రాథమిక అంచనా
- కొలిక్కివచ్చిన లబ్ధిదారుల ఎంపిక
- ఉపాధిహామీ కార్డు కంపల్సరీ
- ఏడాదికి రూ.12వేల చొప్పున పంపిణీ
- జనవరి 26 నుంచి పథకం అమలు
- ప్రతి సంవత్సరం రూ.1200 కోట్ల ఖర్చు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక కొలిక్కివచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 లక్షల మంది కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్దేశించుకున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇప్పటికే ప్రాథమికంగా అంచనా వేసింది. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేల చొప్పున సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. లబ్ధిదారుల ఎంపికకు ఉపాధి హామీ పథకాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని సూచించింది. దీనికి అనుగుణంగా కసరత్తు చేపట్టిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ.. రాష్ట్రంలో 29 లక్షల మంది వ్యవసాయ కూలీలకు భూమి లేదని తేల్చింది. ఏడాదిలో కనీసం 20 రోజులు 'ఉపాధి' పనులు చేసిన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దాని ప్రకారం ఉపాధి హామీ పథకంలో 202324 ఆర్థిక సంవత్సరంలో ఏడాదిలో 10 లక్షల మంది 20 రోజుల పాటు పనిచేసినట్లు వెల్లడైంది. ఆ లెక్కన లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి ఏటా రూ.1200 కోట్ల మేరకు అవసరమవుతాయని పంచాయతీరాజ్

..మిగతా 2 లో

## పసుపు బోర్డు సరిపోదు..

### రూ.15 వేలు మద్దతు ధర ఇవ్వాలి

- అర్వింద్.. వెకిలి మాటలు మానుకో
- పసుపు బోర్డు కోసం 2014 నుంచే పోరాటం
- పసుపునకు ఎమ్మెస్పీ, జక్రాన్‌పల్లికి ఎయిర్‌పోర్ట్ తీసుకురా..
- బీజేపీ ఎంపీ అర్వింద్‌పై ఎమ్మెల్సీ కవిత ఫైర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నామన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. కేవలం బోర్డు రావడం మాత్రమే సరిపోదని.. మద్ధతు ధర రూ. 15 వేలు ఇవ్వాలన్నారు. పసుపు బోర్డు ప్రారంభోత్సవం బీజేపీ కార్యక్రమంలా చేశారని విమర్శించారు. పసుపు బోర్డు ప్రారంభోత్సవానికి



..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
20.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily



# కమిషన్లు ఇస్తేనే బిల్లులు



**తరువాయి భాగం:**

బీజేపిని ఓడించడం ఎవరితరం కాదని, రానున్న శకం బీజేపీది అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆరు నెలలు హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చే ప్రయత్నం చేసిందని, మరో ఆరు నెలలు మూసి పక్కన ఇండ్లను కూల్చే ప్రయత్నం చేసిందన్నారు. నేడు 1985 నుంచి నేటి వరకు స్థలాలు కొనుక్కొని ఇండ్లు కట్టుకున్న జవహర్ నగర్ ను కూల్చే ప్రయత్నం చేస్తోందని ఆయన అన్నారు. జవహర్ నగర్ లో అన్ని ప్రాంతాల వారు, అన్ని పనులు చేసే వారు ఉన్నారని, ఇక్కడి స్థలాలు అక్రమంగా కబ్జాలు చేసినవి కాదన్నారు ఎంపీ ఈటల రాజేందర్.అంతేకాకుండా..'జవహర్ నగర్ చరిత్ర రాష్ట్రానికి తెలియదు. నాటి బ్రిటిష్ ప్రభుత్వం 5977.3 ఎకరాల భూమిని సైనికుల కోసం అక్వైర్ చేసిన భూమి. ఈ భూములన్నీ నాటి మిలటరీ ఆద్వర్యంలో ఉన్న భూములు. ఈ భూములకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. ఈ భూములన్నీ రక్షణ శాఖకు సంబంధించినవి. 1951 meo సికింద్రబాద్ రాష్ట్ర ప్రభుత్వానికి కేర్ టేకర్ గా ట్రాన్స్ ఫర్ చేసింది. ఈ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినవి కావు. నాడు మాజీ సైనికులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముకున్నారు. ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు గా చేస్తే అప్పో సప్పో చేసి ప్రజలు ప్లాట్లుగా కొన్నారు. రేవంత్ సర్కార్ వచ్చిన తరువాత వాటిని కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. ఎప్పుడు డోజర్లు వస్తాయో, ఎప్పుడు పోలీసులు వస్తారినని ప్రజలు బిక్కు బిక్కుమని బ్రతుకుతున్నారు. జవహర్ నగర పక్కనే అరుంధతి నగర్లో కట్టుకుంటున్న ఇండ్లను కూల్చే ప్రయత్నం చేస్తున్నారు.

రేవంత్ సర్కార్ కు అడ్మినిస్ట్రేషన్ పై పట్టు ఉందా లేదా..? రేవంత్ రెడ్డికి అధికారులు సహకరిస్తున్నారా లేదా..? జవహర్ నగర్, బాలాజీ నగర్, అరుంధతి నగర్ లో 50 వేల నుంచి 2 లక్షల వరకు లంచం ఇస్తే తప్ప అక్కడ ఇండ్లు నిర్మించే ఆస్కారం లేదు.. మొత్తం బ్రోకర్ వ్యవస్థ రాజ్యమేలుతోంది.. సైనికుల సొసైటీకి సంబంధించిన భూములపై రాష్ట్ర ప్రభుత్వ పెత్తనం ఎందుకు..? పేదల ఇండ్లను కూల్చడం ప్రభుత్వం లక్ష్యమా..? ఎకరాలు కొద్ది భూములను కబ్జాలు చేసిన వారిని వదిలేసి గజాలలో కట్టుకున్న ఇండ్లు కూల్చుతారా..? పేదల ఇండ్లను కూల్చేతే సహించేది లేదు.. డంప్ యార్డ్ పక్కన ఉన్న ప్రజల ఇండ్లను కూడా వదలరా..? రేవంత్ సర్కార్ నిజాం సర్కార్ కాదు, ఎవరి జాగీరు కాదు.. మా పార్టీ బలోపేతం జీర్ణించు కోలేనివారు అనేక విష ప్రచారాలు చేస్తారు.. ప్రభుత్వంలో చిన్న బిల్లు విడుదల చేయాలన్న 7 నుంచి 10 శాతం కమిషన్ అడుగుతున్నారు.. నా 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇట్లాంటి అసమర్థ, వైఫల్యం చెందిన, అవినీతి ప్రభుత్వాన్ని చూడలేదు.. కాళేశ్వరం విచారణకు సాహకరిస్తారా అన్న ప్రశ్నకు.. కాళేశ్వరం విచారణకు పిలిస్తే వెళ్తా. కాళేశ్వరం విచారణపై ప్రోటోకాల్ తెలియని వారు అవగాహన లేని వారు ఏదేదో మాట్లాడుతున్నారు.. నాటి ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు నేటి ప్రభుత్వ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు చాలా వ్యత్యాసం ఉంది.. అడ్మినిస్ట్రేషన్ మీద అవగాహన లేని వాళ్ళు పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు.. రాబోవు కాలంలో బీజేపీ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరు' అని ఈటల రాజేందర్ అన్నారు.


# కొమురవెల్లి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**తరువాయి భాగం:**

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మల్లికార్జునస్వామిని ధూళి దర్శనం చేసుకున్నారు. ఆదివారం నైవేద్యం వండి, పాత్రలను అలంకరించి, పూనకాలతో ఊగిపోతూ మల్లన్నకు, గుట్టపై ఉన్న రేణుకా ఎల్లమ్మకు బోనాలు సమర్పించారు. ఆదివారం సుమారు 70 వేల మందికి పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ ఈవో రామాంజనేయులు తెలిపారు. సోమవారం 'పట్నంఅగ్నిగుండం' కార్యక్రమాలను హైదరాబాద్ భక్తులు సొంత ఖర్చులతో నిర్వహిస్తారు.

# హైదరాబాద్‌లో.. కొత్త ఐటీ పార్క్



**తరువాయి భాగం:**

అభివృద్ధి చేయనుంది. క్యాపిటల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుంది. ఈ సంస్థ నిర్ణయం ఆహ్వానించదగింది. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలు ఈ ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు లభిస్తాయి'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**హైదరాబాద్‌కు మరో మైలురాయి..**

సింగపూర్ కేంద్రంగా ఉన్న ఈ కంపెనీ.. ప్రపంచస్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటిగా ఉంది. కాగా, క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించడంతోపాటు ఈ కంపెనీ చేపట్టే కొత్త ఐటీ పార్కు నిర్మాణం హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. కంపెనీ ప్రతినిధి గౌరీశంకర్ నాగభూషణం మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించడం సంతోషంగా ఉందని తెలిపారు. క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్‌లో అంతర్జాతీయ టెక్‌పార్కు (ఐటీపీహెచ్), అవాన్స్ హైదరాబాద్, సైబర్ పెరల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలో అందుబాటులోకి రానుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తికానుందని సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

**ముగిసిన సింగపూర్ పర్యటన..**

సింగపూర్ పర్యటనలో భాగంగా మూడోరోజు సీఎం రేవంత్‌రెడ్డి బృందం.. అక్కడి ప్రధాన వ్యాపార సంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ (ఎస్‌బీఎఫ్) ప్రతినిధులతో ముఖాముఖి సంభాషణలు, చర్చలు జరిపింది. ఆదివారం రాత్రి ఈ బృందం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు బయలుదేరింది. దావోస్ వేదికగా మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే 'ప్రపంచ ఆర్థిక ఫోరం' వార్షిక సదస్సులో ఈ బృందం పాల్గొననుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఈ సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఆ వేదికపై తెలంగాణలో కంపెనీల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా పరిచయం చేయనున్నారు.

**రూ.3950 కోట్ల పెట్టుబడులు..**

సింగపూర్ నుంచి తెలంగాణకు దాదాపు రూ.3,950 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం సింగపూర్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా ఈ మేరకు పెట్టుబడులు సాధించింది. పెట్టుబడులు, ఒప్పందాలతో పాటు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ)తో స్కిల్స్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం కీలక పరిణామం. కాగా, హైదరాబాద్‌లో రూపుదిద్దుకోనున్న ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు సింగపూర్‌కు చెందిన ఎస్టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. ఇందుకోసం రూ.3,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీ, పెట్టుబడుల అవకాశాలపై సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్‌తో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి.

# గ్రామ సభల్లోనే లబ్ధిదారుల ఎంపిక

**తరువాయి భాగం:**

రెండు దఫాలుగా రూ.12వేలు అందిస్తామన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి 12 వేలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామ సభల్లో నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎంపిక చేస్తారని చెప్పారు. ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటామన్నారు. గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారని చెప్పారు.

ఎర్రుపాలెం మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎర్రుపాలెం మండలంలో ఉన్న చెరువులు అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. టూరిజం అభివృద్ధితో స్థానిక ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతుందన్నారు. ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టామని చెప్పారు.

# తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సంచలన విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అవినీతి కుంభకోణాల్లో చిక్కుకుని కేసుల నుంచి బయటపడేందుకు తంటాలు పడుతుందన్నారు. ప్రజల్లో నానాటికి పలచనవుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారిపై పెట్టిన కేసులను అక్రమ కేసులు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంస పాలన చూశామని, ఇప్పుడు 11నెలల కాంగ్రెస్ పాలన చూశామని, రెండు పార్టీలు తెలంగాణను దోచుకోవడమే ప్రధాన లక్ష్యంగా పనిచేశాయని ఇప్పటికే రుజువైందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలన సాగిందన్నారు. రెండు పార్టీలు తెలంగాణ అభివృద్ధిలో విఫలమై పరస్పరం విమర్శలతో తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయన్నారు.

హైదరాబాద్ నగరంలో చిన్న చిన్న రోడ్డు మరమ్మతు పనుల కాంట్రాక్టర్లు కు కూడా బిల్లులు, వీధి లైట్ల మరమ్మతు సిబ్బందికి జీతాలు ఇవ్వని పరిస్థితి కాంగ్రెస్ పాలనలో నెలకొందన్నారు. ఎక్సైజ్ శాఖ బిల్లులు మళ్లింపుతో చివరకు బీర్లు సరఫరా చేయలేని దుస్థితి నెలకొందన్నారు. తెలంగాణలో సమస్యలకు, అవినీతికి ఇన్నాళ్లుగా ఈ రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే బాధ్యత వహించాలన్నారు. మరోవైపు ప్రపంచ మంతా యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాల బారిన పడితే ప్రధానీ మోడీ నాయకత్వంలో మన దేశం ఆర్థికంగా పురోగమిస్తుందన్నారు. అందుకే తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సి ఉందన్నారు.

రాహుల్ గాంధీ ఒకవైపు భారత రాజ్యం మీద పోరాటమంటూ రాజ్యాంగంపై పోరాటం చేస్తానంటున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలకు వంద రోజులు గడిచిపోయాయని, వాటిపై సమాధానం చెప్పాకే రాహుల్ గాంధీతెలంగాణలో అడుగుపెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయలేదో రాహుల్ గాంధీ చెప్పాలన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సాయం, దళితులు, రైతులు, వృద్ధులకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు రాజ్యాంగం పేరిట ఆందోళనలకు దిగుతున్నారన్నారు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డపై కేసీఆర్, రేవంత్ రెడ్డిలు అప్పులు చేయడం..దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని, దీంతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందని, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు యువత బీజేపీలో చేరాలని.. సేవ్ తెలంగాణ, సపోర్టు బీజేపీ నినాదంతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా రానున్న రోజుల్లో అధికారంలో వచ్చేందుకు ముందుడుగు వేయాలని కిషన్ రెడ్డి కోరారు.



# ఖోఖో విశ్వవిజేతగా భారత్

**తరువాయి భాగం:**

టీమ్‌లు సత్తాచాటాయి. ఫైనల్‌లో నేపాల్‌పై భారత మహిళ జట్టు 7840 తేడాతో భారీ విజయం సాధించింది. తొలి ప్రపంచకప్ ట్రోఫీ దక్కించుకుంది. పూర్తి ఆధిపత్యంతో సత్తాచాటారు భారత ప్లేయర్లు.

భారత పురుషుల జట్టు కూడా ఫైనల్‌లో నేపాల్‌పై 5436 తేడాతో గెలిచి టైటిల్ సాధించింది. తుదిపోరులో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన ఇండియా ఫస్ట్ ప్రపంచకప్ విజేతగా నిలిచింది. పురుషుల విభాగంలో ఈ మెగా టోర్నీలో 20 జట్లు తలపడ్డాయి. చివరికి భారత్, నేపాల్ ఫైనల్ చేరాయి. తుదిపోరులోనూ ఇండియా ప్లేయర్లు తిరుగులేని వ్యూహం పాటించి.. అదిరే ఆటతో అదరగొట్టటంతో టైటిల్ కైవసం అయింది. ఈ ప్రపంచ కప్‌తో భారత పల్లె క్రీడ ఖో ఖో విశ్వవ్యాప్తం అయింది. ఈ టోర్నీలో 19 మహిళల జట్లు పోటీ పడ్డాయి.

**అమ్మాయిలు అదుర్స్**

ఫైనల్ పోరులో భారత మహిళా ప్లేయర్లు ఆరంభం నుంచే అదరగొట్టారు. నేపాల్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. టర్న్ 2 ముగిసే సరికే భారత్ 34 పాయింట్లు సాధించింది. చైత్రా బీ దుమ్మురేపారు. ఇండియన్ ప్లేయర్ల దూకుడుతో నేపాల్ ఆసాంతం వెనుకంజలోనే సాగింది. టర్న్ 4 ముగిసే సరికి భారత్‌కు 78 పాయింట్లు దక్కాయి. నేపాల్ 40 పాయింట్లకే పరిమితం అయింది. దీంతో భారీ తేడాతో గెలిచిన ఇండియా మహిళల జట్టు మొట్టమొదటి ఖో ఖో ప్రపంచకప్ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించింది. ఈ ప్రపంచకప్‌లో దక్షిణ కొరియా, ఇరాన్, మలేషియా జట్లపై గ్రూప్ దశలో భారత్ గెలిచింది. క్వార్టర్ ఫైనల్‌లో బంగ్లాదేశ్, సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై ఆధిపత్య విజయాలు సాధించింది. తుదిపోరులోనూ నేపాల్‌ను చిత్తు చేసి భారత మహిళల జట్టు విశ్వవిజేత అయింది.

**పురుషుల టీమ్ ఆధిపత్య విజయం**

భారత పురుషుల జట్టు కూడా ప్రపంచ కప్ ఫైనల్‌లో సత్తాచాటింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. నేపాల్‌ను డిఫెన్స్‌లోకి నెట్టింది. ప్రతీ టర్నుకు ఆధిక్యం పెంచుకుంటూ పోయింది. రెండో టర్న్ ముగిసే సరికి భారత్ 2618తో ముందంజలో నిలిచింది. చివరికి నాలుగు టర్నుల్లో 5436తో ఆధిక్యంలో ఉండి ఫైనల్‌లో విజయం సాధించింది. టైటిల్ కైవసం చేసుకుంది. భారత ప్లేయర్ సుయాష్ గార్గెట్‌కు బెస్ట్ ఆటాకర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# పసుపు బోర్డు సరిపోదు..

**తరువాయి భాగం:**

రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా కేవలం బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ కూర్చొని ప్రారంభించుకున్నారని ధ్వజమెత్తారు. తాము కేంద్రంపై పదేపదే ఒత్తిడి చేయడం వల్లే పసుపు బోర్డు ఏర్పాటయ్యిందన్నారు కవిత. పసుపు బోర్డును ఏర్పాటు చేయాలంటూ 2014లో తాను ఎంపీగా ఎన్నికైన నెల రోజుల్లోనే అప్పటి వాణిజ్యశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ సందర్భంగా గుర్తు చేశారు. పలువురు ముఖ్యమంత్రులను కలిసి పసుపు బోర్డు ఏర్పాటుకు మద్దతుగా లేఖలు సేకరించాను. పీఎం మోడీని రెండు సార్లు కలిసి బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశానని, పార్లమెంట్ లో అనేకసార్లు మాట్లాడడమే కాకుండా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటూ ప్రైవేట్ మెంబర్ బిల్లును కూడా ప్రవేశపెట్టానని వివరించారు. ఇలా తాను గతంలో త్రిముఖ వ్యూహంతో అలుపెరగని పోరాటం చేశానని ఎమ్మెల్సీ కవిత స్పష్టంచేశారు. ఎంపీ అర్వింద్ తన వల్లే పసుపు బోర్డు ఏర్పాటయ్యిందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఎంపీ అర్వింద్ కు వెకిలి మాటలు మాట్లాడడం అలవాటన్నారు.. పసుపు దిగుమతులను నియంత్రించాలన్నారు. ఏటేటా దిగుమతులు పెరుగుతున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. జాక్రాన్ పల్లిలో విమానాశ్రయానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించిందని.. అక్కడ ఎయిర్ పోర్టు తీసుకురావాలని ఎంపీ అర్వింద్ ను డిమాండ్ చేశారు కవిత.

**రూ.15వేలు మద్దతు ధర ఏది?**

క్వింటాలు పసుపునకు రూ.15 వేల కనీస మద్దతు ధర ప్రకటించాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసుపు దిగుమతులపై నియంత్రణ విధించాలని సూచించారు. ఈ రెండు చేసినప్పుడే పసుపు బోర్డుకు సార్థకత ఏర్పడుతుందని, అప్పుడే పసుపు రైతులకు సంపూర్ణన్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. తూతూ మంత్రంగా పసుపు బోర్డును ఏర్పాటు చేయడం కాదని, అందుకు తగిన సౌకర్యాలు పరిశోధన సామర్థ్యాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చాలని సూచించారు. పసుపు బోర్డునే ఏర్పాటు చేయాలని తాము కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని గుర్తు చేశారు. తాము పసుపు బోర్డుపై డిమాండ్ చేసినప్పుడు బీజేపీ ఎంపీ అర్వింద్ రాజకీయాల్లో కూడా లేదని విమర్శించారు. పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటించిన విధానంపై అభ్యంతరాలున్నాయని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ కార్యక్రమంలా చేశారని ఆక్షేపించారు.

# కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం

**తరువాయి భాగం:**

గంటలోపలే మంటలు అదుపులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. కాగా, మౌని అమావాస్య ఏర్పాట్లను సమీక్షించేందుకు ప్రయాగ్‌రాజ్‌లోనే ఉన్న సీఎం యోగి ఆదిత్యనాథ్ ఘటనా స్థలిని పరిశీలించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రధాని నరేంద్ర మోదీ సైతం సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు ఫోన్ చేసి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. 45 రోజులపాటు జరిగే మహా కుంభమేళా జనవరి 13న పౌష పూర్ణిమ నాడు ప్రారంభమైంది. శనివారం వరకు 7.72 కోట్ల మందికి పైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ఆదివారం దాదాపు 46.95 లక్షల మంది పవిత్ర స్నానాలు ఆచరించారని అధికారులు చెప్పారు.

# 10 లక్షల మందికే ఆత్మీయ భరోసా

**తరువాయి భాగం:**

శాఖ అంచనా వేస్తోంది.

**'అనుసంధానం' కాని వారిలో గుబులు**

ఆత్మీయ భరోసా కింద సాయం పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో.. ఆధార్, జాబ్ కార్డులు, బ్యాంకు పాస్‌పుస్తకాలు అనుసంధానం కాని, వాటిలో తప్పులుదొర్లిన 'ఉపాధి' కూలీలు ఆందోళన చెందుతున్నారు. తప్పులను ఈ నెల 25వ తేదీలోపు సవరించాలని పంచాయతీరాజ్ శాఖ.. జిల్లాల్లోని అధికారులను ఆదేశించింది. మొత్తం 6,92,921 మంది ఆధార్‌కార్డుల్లో తప్పులు ఉండగా.. ఆదివారం వరకు 4,99,495 మంది కార్డులను సవరించారు. జాబ్ కార్డులు, బ్యాంకు పాస్‌పుస్తకాల్లోని తప్పులను కూడా సవరిస్తున్నారు. అధికారులు నిర్దిష్ట గడువులోగా తప్పులను సవరిస్తారా? అనుసంధానం పూర్తవుతుందా? తమకు సాయం అందుతుందా? అని కూలీలు ఆందోళనకు గురవుతున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం, 20.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## చికెన్ సెంటర్ ను ప్రారంభించిన షేక్ హమీద్



**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ లో గాడిదల వెంకన్న చికెన్ సెంటర్ ను మద్దిరాల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ హమీద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సొంతంగా బిజినెస్ చేయడం ఉత్తమ మార్గం అని పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభించిన గాడిదల వెంకన్న చికెన్ షాప్ బాగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రఫీక్, బస్తి వాసులు శ్రీశైలం యాదవ్, వీరన్న యాదవ్ పాల్గొన్నారు.



## ఎలాంటి ఆంక్షలు లేకుండా
# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ, విశాల భారతి**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ కూలీలదరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం పథకాల అమలుపై కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు సహాయం అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తుంది. ఎన్నికల అప్పుడు వ్యవసాయ కూలీలకు ఇస్తాం అని చెప్పి ఇప్పుడు ఉపాధి కూలీలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారు. వ్యవసాయ కూలీలు అందరూ ఉపాధి హామీ పథకంలో ఎన్రోల్ కాలేరు కాబట్టి వారిని కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు.60 సంవత్సరాలపై బడిన వారు జాబ్ కార్డు లేక ఉపాధి హామీలో ఎన్రోల్ కారు వారు కూడా ఉపాధి లేక వ్యవసాయ కూలీగా పనులకు వెళ్తారు వారిని కూడా పరిగణించాలని అన్నారు.ఎన్నికలప్పుడు వ్యవసాయ కూలీలకని ఇప్పుడు ఆంక్షలు,కండిషన్ పెట్టి,20 పని దినాలు ఉన్న కూలీలకు అంటూ లబ్ధిదారుల సంఖ్యను తగ్గిస్తున్నారని అన్నారు.నిజామాబాద్ జిల్లాలో ఉపాధి హామీ జాబ్ కార్డ్స్ 2,36,264 ఉంటే జాబ్ సీకర్స్ 435402 మంది ఉన్నారు. ఈ ప్రభుత్వం పెట్టిన ఆంక్షల వల్ల 43885 మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వబోతున్నారు.ఇది జాబ్ కార్డ్స్ ఉన్నవారిలో కేవలం 10 శాతం మాత్రమే,90 శాతం మందిని అంక్షలతో కోతలు కోసారని అన్నారు.కామారెడ్డి జిల్లాలో జాబ్ సీకర్స్ 408190 ఉంటే 15501 మందికి మాత్రమే ఎంపిక చేసారు.మొత్తం జాబ్ సీకర్స్ లో ఇది 10 శాతం కంటే తక్కువె అని తెలిపారు. కాబట్టి ఎలాంటి ఆంక్షలు లేకుండా కూలీలదరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పసుపు బోర్డు ప్రారంభోత్సవం బీజేపీ కార్యక్రమంలా చేశారు

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**బాల్కొండ, విశాల భారతి**



పసుపు బోర్డు ప్రారంభోత్సవం బీజేపీ కార్యక్రమంలా చేశారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,బాజిరెడ్డి గోవర్ధన్, విఠల్ రావు తదితరులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నామని తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటించిన విధానంపై అభ్యంతరాలున్నాయని అన్నారు. పసుపు బోర్డు ప్రారంభోత్సవం బీజేపీ కార్యక్రమంలా చేశారని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆహ్వానించకుండా ప్రోటోకాల్ పాటించలేదన్నారు. కేవలం బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీ కూర్చొని ప్రారంభించుకున్నారని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరం అని అన్నారు.2014లో తాను ఎంపీగా ఎన్నికైన నెల రోజుల్లోనే అప్పటి వాణిజ్య శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశానని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని రెండు సార్లు కలిశానని అన్నారు.పసుపు బోర్డుకు ప్రయత్నం చేస్తేనే పసుపు ఆధారంగా రావాల్సిన పరిశ్రమల కోసం కృషి చేశన్నారు. పసుపుకు రూ.15 వేల మద్ధతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశాను. త్రిముఖ వ్యూహంతో అలుపెరగని పోరాటం చేశానని తెలిపారు. కేవలం బోర్డు రావడం మాత్రమే సరిపోదు, మద్ధతు ధర ఉంటేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని అన్నారు.ఇతర దేశాల నుంచి నాణ్యతలేని పసుపు దిగుమతి అవుతుందని,దాంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు.పసుపు దిగుమతులను నియంత్రించాలని ఎప్పటి నుంచో నేను డిమాండ్ చేస్తున్నాని అన్నారు. 2014లో 8 లక్షల క్వింటాళ్లు దిగుమతవుతే ,ఇప్పుడు రెట్టింపయ్యిందని చెప్పారు.ఏటేటా దిగుమతులు పెరుగుతున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేవలం రాజకీయం కోసం పసుపు బోర్డు కాకపోతే... వెంటనే దిగుమతులపై నియంత్రణ విధించాలని డిమాండ్ చేశారు.పసుపుకు రూ 15 వేల మద్ధతు ధర ప్రకటించాలని తెలిపారు.ఎంపీ అర్వింద్ కు వెకిలి మాటలు మాట్లాడడం అలవాటని తాము పసుపు బోర్డు డిమాండ్ చేసే నాటికి అర్వింద్ అసలు రాజకీయాల్లో లేరని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో ఆయన తండ్రి చాటు బిడ్డగా ఉన్నారు.ఎంపీగా గెలిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని బాండ్ పేపర్ పై రాసిచ్చిన అర్వింద్ ఎంపీగా గెలిచిన తర్వాత పసుపు బోర్డు కంటే స్పైసెస్ బోర్డే బాగుటుందని అన్నారు.తాము కేంద్రంపై పదేపదే ఒత్తిడి చేయడం వల్ల ఆ స్పైసెస్ బోర్డు కార్యాలయం ఏర్పాటైందని అన్నారు. అది కూడా ఆయన గొప్పతనమని అర్వింద్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. స్పైసెస్ బోర్డు బెంజ్ కారులాంటిది,పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని అర్వింద్ అన్నారు.ఒకవేళ బెంజ్ కారు ఉంటే అంబాసిడర్ కారు ఎందుకు ఇచ్చినట్లు అని అన్నారు. ఎంపీ అర్వింద్ గాలి మాటలు మాట్లాడడం మానేయాలని అన్నారు.ఎవరు ఏం చేయకున్నా ప్రతి మూడో సంవత్సరం పసుపు ధర పెరుగుతుంది,కానీ అది తన ఘనత అని అర్వింద్ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.రైతాంగాన్ని బీజేపీ మోసం చేయడం ఆపేయాలని కోరారు.స్పైసెస్ పార్కు ఏర్పాటుకు వేల్పూర్ వద్ద కేసీఆర్ ప్రభుత్వం 42 ఎకరాలు కేటాయించారని అన్నారు.ఆ పార్కులో పసుపు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు.జాక్రాన్ పల్లిలో విమానాశ్రయానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించింది.అక్కడ ఎయిర్ పోర్టు తీసుకురావాలని ఎంపీ అర్వింద్ ను డిమాండ్ చేశారు.



## లెన్స్ వేర్ ఆప్టికల్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- డాక్టర్ రామ్మూర్తి యాదవ్

**సూర్యాపేట, విశాల భారతి**
లెన్స్ వేర్ ఆప్టికల్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లెన్స్ వేర్ ఆప్టికల్స్ షాప్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పెద్ద పెద్ద నగరాలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్న సూర్యాపేట పట్టణంలో మల్టీ బ్రాండెడ్ ఆప్టికల్స్ షాప్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. మనిషికి కళ్లు అత్యంత ప్రధానమని, కళ్లకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు ఉప్పుల లింగయ్య, నిమ్మనగోటి శివసాయి మాట్లాడుతూ మల్టీ బ్రాండెడ్ ఆప్టికల్స్ తో లెన్స్ వేర్ ఆప్టికల్స్ ప్రారంభించినట్లు తెలిపారు. కంప్యూటరైజ్డ్ ఐ టెస్టింగ్ తో కంటి సమస్యలను గుర్తించి తగిన ఆప్టికల్స్ అందించడం జరుగుతుందన్నారు. అన్ని రకాల సన్ గ్లాసెస్ లభించనున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవ సందర్భంగా తాము అందించే ప్రత్యేక రాయితీలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జ్యోతి కరుణాకర్,నిమ్మల వెంకన్న, ఫరూక్, కందిమల్ల మధుసూదన్, వీరబోయిన పోరమల్లు, గుండాల సందీప్, బోయిన గణేష్, ఉప్పల గంగయ్య, వీరబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో పత్తాలేని రెవెన్యూ, ఆర్ అండ్ బి శాఖలు

- అప్రమత్తంగా విద్యుత్ శాఖ
- మెరుగైన వైద్య సేవలు అందించిన వైద్య సిబ్బంది

**విశాలభారతి, భీమదేవరపల్లి :**
కొత్తకొండ సబ్ స్టేషన్ విద్యుత్ శాఖ ఏఈ శిరీష్ కుమార్, సబ్ ఇంజనీర్ రఘు, మోహన్, లైన్ ఇన్స్పెక్టర్ సంపత్, లైన్మెన్ వెంకట్ రెడ్డి, జేఎల్ఎంలు రామకృష్ణ, అరవింద్, రాజకుమార్, సాంబయ్య, తదితరులు విశేష సేవలు అందించి 24 గంటల విద్యుత్ సదుపాయం ఎలాంటి అంతరాయం లేకుండా చూశారు. వైద్యశాఖ డాక్టర్ మౌనిక నేతృత్వంలో హెచ్ఈఓ రాజేశ్వర్ రెడ్డి, ఏఎన్ఎం అనిత కుమారి, హెచ్ఎ రామాంజనేయులు, సత్యవేద, ఆశా కార్యకర్తలు స్వరూప, గీత, వసంత, సరిత, సఖి కేంద్రం వన్ స్టాప్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ తదితరులు భక్తులకు సేవలు అందించారు.



**పత్తాకులేని రెవెన్యూ, ఆర్ అండ్ బి శాఖలు:**
ల్యాండ్ అక్వేషన్ చేపట్టాల్సిన రెవెన్యూ శాఖ బైపాస్ రోడ్డు రైతులు స్థలాన్ని కేటాయించకపోవడంతో పోలీసుల జోక్యంతో అప్పటికప్పుడు సద్దుమణిగింది. రోడ్డుకు ఇరువైపులా పొదలను చెట్లను తొలగించి, తారు రోడ్డుపై ఉన్నగుంతలు పూడ్చకపోవడం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జాతరలో ఈ శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల వివిధ శాఖల అధికారులు తమ నెత్తిన భారం పడిందని వాపోయారు.

# రాష్ట్రంలో ఇళ్లు లేని కుటుంబాలు 30 లక్షలు

- ప్రాథమికంగా నిర్ధారించిన రాష్ట్ర ప్రభుత్వం
- ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుకు మళ్లీ అవకాశం
- కొత్త రేషన్ కార్డులు, మార్పులు చేర్పులకు కూడా..
- గతంలో దరఖాస్తు చేసుకోని వారికి మరో చాన్స్
- రేపటి నుంచి 24 వరకు గ్రామ సభల్లో స్వీకరణ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో ఇళ్లు లేని కుటుంబాలు దాదాపు 30 లక్షల వరకూ ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఇందులో 19 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఉండగా.. స్థలాలు కూడా లేని వారు దాదాపు 11 లక్షల మందికి పైగా ఉన్నట్లు గుర్తించింది. ఇందిరమ్మ ఇళ్ల కోసం మరోసారి దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డులు, కార్డుల్లో మార్పులు, కుటుంబ సభ్యుల చేరికల కోసం మళ్లీ దరఖాస్తులు తీసుకోనుంది. అయితే, గత ఏడాది నిర్వహించిన ప్రజాపాలన, ఇటీవల నిర్వహించిన కులగణనలో ఈ వివరాలను వెల్లడించని వారికి ఇప్పుడు దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చింది. మంగళవారం నుంచి ఈ నెల 24 వరకు నిర్వహించనున్న గ్రామ సభల్లో ప్రజలు దరఖాస్తులు చేసుకునేందుకు సర్కారు అవకాశం కల్పించింది. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు.వీటితోపాటు ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద కూలీల కుటుంబాలకు అందించబోయే ఆర్థికసాయాన్ని మహిళల ఖాతాల్లో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. కొత్త రేషన్‌కార్డులు, లేదా ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు, సభ్యుల మార్పులు, చేర్పుల కోసం తాజాగా దరఖాస్తులను తీసుకోవడంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సీఎస్ సూచించారు. గ్రామసభల్లో తీసుకోబోయే దరఖాస్తుల్లో ముఖ్యంగా కుటుంబ పెద్దతోపాటు కుటుంబ సభ్యుల వివరాలు, సభ్యులందరి ఆధార్ నంబర్లు, కులం, ఫోన్ నంబరు సహా పూర్తి చిరునామా తీసుకుంటారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకోనున్నారు. రాష్ట్రంలో రేషన్‌కార్డులు లేని కుటుంబాలు 6,68,309 ఉన్నాయని కులగణనలో భాగంగా ఈ నెల 18 నాటికి ప్రభుత్వానికి అందిన వివరాల్లో తేలింది. ఇదే విషయాన్ని కలెక్టర్లకు పంపిన జాబితాలో పేర్కొన్నారు. అయితే ఇప్పటికే ఉన్న రేషన్‌కార్డుల్లో సభ్యుల చేర్పులు, మార్పులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు 12,07,895 ఉండగా, వీటి ద్వారా 18,01,033 సభ్యులు ఉన్నారు. వీటిలో కొన్ని పరిశీలన జరగ్గా, మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయి.సభ్యుల చేర్పులు, కొత్త కార్డుల కోసం మొత్తం 18,76,204దరఖాస్తులు రాగా, వీటి ద్వారా 29,66,085 మంది సభ్యులకు లబ్ధి చేకూరనుంది. ఇవికాక కొత్తగా ఎవరైనా రేషన్ కార్డుల కోసం లేదా మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఇక ఇందిరమ్మ ఇళ్ల విషయంలోనూ ఇదే విధానాన్ని అనుసరించనున్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో సోమవారం నాటికి సర్వే పూర్తవనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వానికి వచ్చిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 18,68,572 మందికి ఇళ్ల స్థలాలు ఉండగా, 11,60,979మందికి స్థలాలు లేనట్లు గుర్తించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వానికి 80.54 లక్షల దరఖాస్తులు రాగా వీటిలో ఇప్పటివరకు ఇళ్ల స్థలం ఉన్నవారు, లేని వారు కలిపి 30,29,551 మంది ఉన్నట్లు తేలగా, మిగిలిన 50.24లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. ఈనెల 24 వరకు తీసుకోబోయే దరఖాస్తులపైనా అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఆ తర్వాత అర్హుల జాబితాను సిద్ధం చేస్తారు. ఇందుకు సంబంధించిన సూచనలను విడిగా ఇవ్వనున్నట్లు ఉత్తర్వుల్లో సీఎస్ పేర్కొన్నారు.



## భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి

**బాల్కొండ, విశాల భారతి**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ లైన్ లో రూ.2 కోట్ల ఖర్చుతో నిర్మించిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర ఎక్సైజ్,జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఈ సెంటర్ల ద్వారా మహిళలకు పూర్తి రక్షణ కల్పించే విధంగా సేవలు ఉంటాయని అన్నారు. మహిళలు ఈ సెంటర్ సేవలపై అవగాహన పెంచుకోవాలన్నారు.జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ నిర్మాణానికి రూ.2.10 కోట్లు వెచ్చించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు, బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం అన్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదు అయినా పోక్సో కేసులు అన్నింటికి కౌన్సెలింగ్ ఇప్పించి వారికి భరోసా కల్పిస్తున్నాం అన్నారు. బాధిత మహిళలకు నష్టపరిహారం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బాలికలకు ఎప్పుడు లేనంత విధంగా భద్రత కల్పిస్తూ వారి సహాయం కోసం భరోసా సెంటర్ ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి,దన్పల్ సుర్యనారయణ, డిజిపి జితేంధర్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జనవరి 28న వీరభద్రుడి హుండీ లెక్కింపు

- కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు

**విశాలభారతి, భీమదేవరపల్లి :**
మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు జనవరి 10న ప్రారంభమై 18న ముగిసాయి. భద్రకాళి సమేత శ్రీ వీరభద్రుడి హుండీ లెక్కింపు జనవరి 28 మంగళవారం రోజు ఉంటుందని ఈవో కిషన్ రావు తెలిపారు. ఆసక్తి గలవారు హుండీ లెక్కింపులో పాల్గొనాలని కోరారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మేడిపల్లి,విశాలభారతి:**

మేడ్చల్ నియోజకవర్గం లోని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2.8కోట్ల నిధుల తో సిసి రోడ్లు,మరియు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డి ,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ తో కలిసి శంకుస్థాపన పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో,డిప్యూటీ మేయర్ శివ గౌడ్,స్థానిక కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# తొర్రూరు సిఐగా గణేష్



**తొర్రూరు, విశాలభారతి:**

తొర్రూరు నూతన సిఐగా టి. గణేష్ నియమితులయ్యారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐగా ఆయన బాధ్యతలు చేపట్టారు.2009 బ్యాచ్ కు చెందిన గణేష్ గతంలో ఇంటెలిజెన్స్, మట్టేవాడ , ఆత్మకూరు సీఐ గా పని చేశారు. ఇప్పటివరకు సిఐగా పనిచేసిన జగదీష్ ఏసీబీ దాడిలో పట్టుబడి సస్పెన్షన్ కు గురయ్యారు.శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతానని, తొర్రూరు పరిధిలో మాదకద్రవ్యాల నియంత్రణకు, నేరాలను అదుపులో ఉంచేందుకు కృషి చేస్తానని సిఐ గణేష్ తెలిపారు.



# పటాన్ చెరులో 35వ మైత్రి క్రికెట్ ట్రోఫీ ప్రారంభం

- ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి**

నేటి తరం యువత క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 35వ మైత్రి క్రికెట్ ట్రోఫీని ఆదివారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని క్రీడారంగానికి కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం 7 కోట్ల 50 లక్షల రూపాయలతో ఆధునిక వసతులతో మైదానాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గత 35 సంవత్సరాలుగా ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఘనత మైత్రి క్రికెట్ క్లబ్ కి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత రెడ్డి, పారిశ్రామికవేత్తలు కే. సత్యనారాయణరెడ్డి, సి. సత్యనారాయణ రెడ్డి, సిఐ వినాయక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహ రెడ్డి, అఫ్జల్, క్రీడాకారులు పాల్గొన్నారు.





# పండగ సాయన్న స్ఫూర్తితో ముందుకు వెళ్దాం

- నీలం మధు ముదిరాజ్
- మీర్ పెట్ లో ఘనంగా పండగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ

**పటాన్ చెరు,విశాలభారతి**

నిజాం రజాకర్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండగ సాయన్న స్ఫూర్తితో ముందుకు వెళ్దామని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ లో ఏర్పాటు చేసిన పండగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ గార్లతో కలిసి నీలం మధు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్న కు పండగ సాయన్న అని పేరు వచ్చిందన్నారు. ముదిరాజ్ కులంలో పుట్టిన ఈ మహానీయుడు బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి నిలిచి బహుజనులకు అండగా నిలిచాడని గుర్తు చేశారు. అలాంటి మహావీరుడు స్ఫూర్తితో మనమంతా ముందుకు కదిలి పేదల పక్షాన నిలబడదామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రేఖ లక్ష్మణ్, పద్మ భాస్కర్, అందేలా శ్రీరాములు యాదవ్, షాద్నగర్ అందాబాబు, మిద్దెల సంతోష్,నిర్వాహకులు మీర్ పేట్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పూలకారం శివశంకర్, జిల్లెలుగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అల్లగోని కుమార్, గొర్కె జగన్, యేడ్ల మల్లేష్, చింతల రాఘవేందర్, తుమ్మల రమేష్, బొమ్మ కంటి దయానంద్, నాయకులు, ముదిరాజ్ సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి**

నిరుపేదల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం పటాన్ చెరు శాఖ, బండారు హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామ్మోహన్ గుప్తా, ప్రముఖ వైద్యులు డాక్టర్ సుశ్రుత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# పండగ సాయన్న స్ఫూర్తితో ముందుకు వెళ్దాం

- నీలం మధు ముదిరాజ్
- మీర్ పెట్ లో ఘనంగా పండగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ

**పటాన్ చెరు,విశాలభారతి:**

నిజాం రజాకర్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండగ సాయన్న స్ఫూర్తితో ముందుకు వెళ్దామని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ లో ఏర్పాటు చేసిన పండగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ గార్లతో కలిసి నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్న కు పండగ సాయన్న అని పేరు వచ్చిందన్నారు. ముదిరాజ్ కులంలో పుట్టిన ఈ మహానీయుడు బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి నిలిచి బహుజనులకు అండగా నిలిచాడని గుర్తు చేశారు. అలాంటి మహావీరుడు స్ఫూర్తితో మనమంతా ముందుకు కదిలి పేదల పక్షాన నిలబడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రేఖ లక్ష్మణ్, పద్మ భాస్కర్, అందేలా శ్రీరాములు యాదవ్, షాద్నగర్ అందాబాబు, మిద్దెలసంతోష్,నిర్వాహకులు మీర్ పేట్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పూలకారం శివశంకర్, జిల్లెలుగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అల్లగోని కుమార్, గొర్కె జగన్, యేడ్ల మల్లేష్, చింతల రాఘవేందర్, తుమ్మల రమేష్, బొమ్మ కంటి దయానంద్, నాయకులు, ముదిరాజ్ సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# బీజేపీ పూర్వ నాయకుల ఆత్మీయ సమ్మేళనం

**నేరేడుచర్ల, విశాలభారతి:**

భారతీయ జనతా పార్టీ పూర్వ నాయకుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నేరేడుచర్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ కోసం ఆనాడు 1980 నుండి పనిచేసిన నాయకులు బిజెపి పార్టీ ఎదుగుదలకు గెలుపునకు కావలసిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. దేశంలో రెండు సీట్ల నుండి 303 సీట్లకు ఎదిగినాము అంటే కార్యకర్తల కష్టఫలమేనని పార్టీ కోసం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పార్టీని వీడకుండా ఇప్పటికి కష్టపడుతున్నారని, వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, ఆత్మీయ సమ్మేళనం అంటే అందరిని కలుపుకుపోవడమేనని సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతు గురువయ్య గౌడ్, అంబటి నాగేశ్వరరావు, నంద్యాల వెంకటరెడ్డి,కొప్పుల రాంరెడ్డి, దెనుమ కొండ రామరాజు, గంధం శావయ్య,పూర్ణచందర్ రావు, వెన్నం సురేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# అమీన్ పూర్ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నాం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.కోటితో నిర్మించిన పంచతత్వ పార్కు ప్రారంభం
- బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**పటాన్ చెరు,విశాలభారతి**

అమీన్ పూర్ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు సాయి అంబికా కాలనీలో కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన పంచతత్వ పార్కును స్థానిక మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగంగారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం 16వ వార్డు పరిధిలోని నర్రెగూడెం ఇండస్ వ్యాలీ కాలనీలో 45 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా విస్తరిస్తున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర

- పల్లె పాదయాత్రలో సామాజిక కార్యకర్త కర్నె రవి

**మణుగూరు, విశాలభారతి:**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సామాజిక కార్యకర్త, లాయరు కర్నె రవి శనివారం పల్లె పాదయాత్ర ప్రారంభించారు. ఈ పల్లె పాదయాత్రకు తిర్లాపురం గ్రామానికి చెందిన అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు మద్దతు తెలిపాయి. మణుగూరు మండలంలోని పలు సమస్యలు మణుగూరు బిటీపిఎస్ నుండి ఏటూరునాగారం వెళ్లే ప్రధాన రోడ్డుకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని కర్నె రవి డిమాండ్ చేసారు. ఆదివారం ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఆయన మణుగూరు మండలం తిర్లాపురం సమ్మక్క సారలమ్మ గుడి వద్ద నుండి మొదటి రోజు పల్లె యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి పలు సమస్యలతో కూడిన వినతులు సమర్పించారు.గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని, రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీలను అభివృద్ధి పరచాలన్నారు. మణుగూరు పరిధిలోని గిరిజనులకు గిరిజన పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ రైల్వే ట్రాక్ లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు న్యాయం చేయాలన్నారు. మణుగూరు మండలంలో సింగరేణి కొత్త గనులు ఏర్పాటుచేసి మణుగూరు అబివృద్ధి చేయాలని కోరారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
20.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## ముల్కనూర్‌లో ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్షలు

▸ మండల విద్యాధికారి సునీతారాణి

విశాలభారతి, భీమదేవరపల్లి :

జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్షలు ముల్కనూర్ లోని బాలుర జిల్లా పరిషత్ పాఠశాల లో ప్రశాంతంగా ముగిసాయి. మొత్తం 111 మంది విద్యార్థులను ఈ పరీక్షా కేంద్రానికి కేటాయించారు. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని మండల విద్యాధికారి సునీతారాణి తెలిపారు. ఈ పరీక్షలకు చీఫ్ సూపరింటెంట్ పి. రవి ప్రకాష్ రావు, డిపార్ట్మెంటల్ అధికారిగా దాసరి రవీందర్ వ్యవహరించారు.

# మాదాపూర్‌లో గంజాయి, హాష్ ఆయిల్ కలకలం

▸ నిందితులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న పోలీసులు

▸ ఎన్ టిపిఎస్ కేసు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు

శేరిలింగంపల్లి,విశాలభారతి:





శేరిలింగంపల్లి మాదాపూర్ కొండాపూర్ గచ్చిబౌలి లలో గంజాయి కేటుగాళ్ళ చేష్టలు పెట్రేగిపోతున్నాయి ఓ వైపు ఎక్సైజ్ పోలీస్ అధికారులు ఎన్ని చర్యలు చేపడుతున్న మరోవైపు గంజాయి కేటుగాళ్ళు మాత్రం వారి ఆగడాలను ఆపడం లేదు ఏదో ఒక మూల రోజుకొక ముఠా పట్టుబడుతూనే ఉన్నారు. శుక్రవారం ఓయో రూంలో గంజాయి దుకాణం పెట్టిన యువతీ యువకుడు పట్టుబడగా తాజాగా మరుసటి రోజు శనివారం రాత్రి ఎండు గంజాయి,హష్ ఆయిల్ అమ్ముతు మరొక ముఠా పట్టుబడింది.పోలీస్ ఎక్సైజ్ అధికారులు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం..ఎండు గంజాయి,హష్ ఆయిల్ తరలిస్తు అమ్ముతున్నారన్న పక్క సమాచారంతో శంషాబాద్ డీటీఎఫ్ పోలీస్ బృందం శనివారం రాత్రి సమయంలో సిద్దిక్ నగర్ లో ఓ ఐటీ ఉద్యోగికి అమ్ముతున్న సమయంలో రెడ్ హ్యాండెడ్ గ పట్టుకొని వారి వద్దనుండి (830)గ్రాముల ఎండు గంజాయి (14) గ్రాముల హష్ ఆయిల్ తో పాటు ఒక ద్విచక్ర వాహనం రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. అయితే నిందితులు విద్యార్థులను వ్యసనాలకు గురిచేస్తూ మాదాపూర్, గచ్చిబౌలి, నానక్ రాంగూడా, కొండాపూర్ ప్రాంతాలలోని ఐటీ ఉద్యోగులు ఇంజనీరింగ్ విద్యార్థులను టార్గెట్ చేసుకొని వారికీ అమ్ముతున్నట్లుగా గుర్తించారు.నిందితులపై ఎన్ టీ పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు ఎక్సైజ్ పోలీస్ అధికారులు.ఈ దాడుల్లో డీటీఎఫ్ శంషాబాద్ అధికారులు సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్ఐ శ్రీకాంత్, ఫకృద్దీన్, మల్లేష్, గణేష్, నిఖిల్, సాయి శంకర్ పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

▸ ఎస్సై రాజ్ కుమార్

పినపాక, విశాలభారతి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ నందు ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణాలు చేయకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడపరాదని హెచ్చరించారు. వాహనాలను అతివేగంగా నడపితే చర్యలు తప్పవన్నారు. మధ్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదార బారిన పడొద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్సూరు, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## కాలనీ సమస్యల పరిష్కారానికి సహకరించండి

▸ ఎంపీ ఈటలకు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

ఎల్బీనగర్, విశాలభారతి:

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలోని అభివృద్ధి, సమస్యలను పరిష్కరించాలని ఈటల రాజేందర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎం.పీ ఈటల మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి, కాలనీ అభివృద్ధికి కృషి చేసే విధంగా చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ముత్యాలు, ట్రెజరర్ యాదగిరి గౌడ్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నరసింహా రెడ్డి, ఎల్లయ్య, నాయకులు శ్యాం కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## బీదర్ నుండి అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

శేరిలింగంపల్లి,విశాలభారతి:

కర్ణాటకలోని బీదర్ నుండి అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసుల అదుపులోకి డిటిఎఫ్ ఎక్సైజ్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో చందానగర్ లో గంజాయి తరలిస్తున్న షేక్ ఆసిఫ్ అనే వ్యక్తిని పట్టుకున్నారు. అతని వద్ద నుంచి ఒకటి పాయింట్ ఐదు కేజీల గంజాయితో పాటు ఆటో రిక్షా, మొబైల్ ఫోన్ రూ.7వేల 200 స్వాధీనం చేసుకున్నారు. షేక్ ఆసిఫ్ బీదర్ నుండి తన ఆటోలో ఎండు గంజాయిని అక్రమంగా తరలిస్తూ నగరంలోని హఫీజ్పేట్ మియాపూర్, కొండాపూర్, నానాక్రంగుడా ,గచ్చిబౌలి, ప్రాంతాలలో ఇంజనీరింగ్ విద్యార్థులు ,ఐటి ఉద్యోగులకు, విక్రయిస్తున్నట్లు తెలిసింది. నిందితుడిపై ఎన్ టిపిఎస్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో డిటిఎఫ్ సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,సిబ్బంది ఫక్రుద్దీన్,నెహ్రూ, నిఖిల్, సాయి శంకర్,ఎన్ శంకర్,తదితరులు పాల్గొన్నారు.



## రూ.2లక్షల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే వేముల

బాల్కొండ, విశాల భారతి

బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామానికి చెందిన నిజాముద్దీన్ ఇటీవలే ప్రమాద వశాత్తు యాక్సిడెంట్ కి గుర్రై తలకు తీవ్ర గాయాలతో నిమ్స్ లో చేరి వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నారు. ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో అతని చికిత్స కోసం రూ.2 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. మంజురైన ఎల్ఓసి కాపీని సంబంధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్ లో ఎమ్మెల్యే వేముల అందజేశారు. నిరుపేదలమైన మాకు చికిత్స కొరకు ఎమ్మెల్యే ఎల్ఓసి మంజూరు చేశారని, వారి మేలు మర్చి పోలేమని,జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేసారు. అదే విధంగా అతనికి మెరుగైన చికిత్స అందజేయాలని, భుజానికి కావాల్సిన శస్త్ర చికిత్స ఆరోగ్య శ్రీ ద్వారా చేయాలని నిమ్స్ హాస్పిటల్ వైద్యులను ఎమ్మెల్యే కోరారు.



## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

▸ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం, విశాలభారతి:

నాచారం డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భగా కాలనీలో నెలకొన్న సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ రోడ్ మొదలగు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిడి మోహన్ రెడ్డి , కంచర్ల మధుసూదన్ రెడ్డి హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులు కాదు.. పర్యావరణ పరిరక్షకులు

▸ వారి సేవలు వెలకట్టలేనివి

▸ బ్రహ్మోత్సవాలలో అద్దంలా మెరిసిన పురవీధులు, పరిసరాలు

▸ వారిని ఘనంగా సన్మానించిన ఆలయ ఈవో కిషన్ రావు

విశాలభారతి, భీమదేవరపల్లి :

తెలతెలవారకముందే, తొలికోడి కూయకముందే రోడ్లపై కనిపించే పర్యావరణ దేవుళ్ళు పారిశుద్ధ్య కార్మికులు. కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు గత పది రోజులుగా లక్షలాది భక్తులతో కిటకిటలాడుతూ, జన సందోహంతో నిండిన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర వహించిన పారిశుద్ధ్య కార్మికులకు ఆ వీరభద్రుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అర్చకులు దీవించారు.

**అద్దంలా మెరిసే పరిసరాల వెనుక పారిశుద్ధ్య కార్మికుల సేవలు:**

బ్రహ్మోత్సవాల వేళ గత పది రోజులుగా ఉదయం లేవగానే వారి ముఖం అద్దంలో చూసుకుంటారో లేదో కానీ, జాతరలోని రోడ్లను మాత్రం అద్దంలా కనిపించేట్లు చేసిన ఘనత మాత్రం కచ్చితంగా "పారిశుద్ధ్య కార్మికులదే." లక్షలాదిమంది భక్తజనం హాజరైన వేళ అలుపు, సొలుపు లేకుండా కుటుంబాలను సైతం వదిలి రోడ్లపైకి వచ్చి శుభ్రం చేయడంలో ముందంజలో ఉండేది వారు మాత్రమే. గుర్తింపు లేని కార్మికులు ఎవరైనా ఉన్నారా అంటే అది పారిశుద్ధ్య కార్మికులే. బ్రహ్మోత్సవాల వేల మాత్రమే కాకుండా ప్రతి రోజు రోడ్లను, వీధులను, పరిసరాలను పరిరక్షించే పారిశుద్ధ్య కార్మికులకు ఓ సలాం !

**పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం:**

కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర బ్రహ్మోత్సవాల్లో విశేష సేవలందించిన పారిశుధ్య కార్మికులను శనివారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కిషన్ రావు మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల ప్రారంభం నుంచి ముగింపు వరకు పారిశుద్ధ్య కార్మికులు ఎంపీఓ నాగరాజు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలందించడం అభినందనీయమన్నారు. పారిశుధ్య కార్మికులు నిజమైన సమాజ సేవకులని, కార్మికుల వల్లనే జాతర పరిశుభ్రం, పచ్చదనంతో కలకల లాడుతుందని, పారిశుధ్య కార్మికులు లేని జాతరను ఊహించుకోలేమని అన్నారు. అనంతరం ఎంపీడీవో వీరేశం, ఎంపీఓ నాగరాజు మాట్లాడుతూ, చెత్తను తొలగించడం మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఆలస్యం చేయకుండా చేసిన పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, కాంచనపల్లి రాజయ్య, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ త్యాగ ఫలితమే భారత రాజ్యాంగం

▸ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పూజించాలి

▸ అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య

బోడుప్పల్ ,విశాలభారతి:

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 309వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని మనకు అందించాడని అన్నారు. ఆలాంటి అత్యుత్తమ రాజ్యాంగం భారత దేశంలో అమలు చేయబడ్డ రోజు జనవరి 26 కాబట్టి రాబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని విధిగా ఉంచాలని నత్తి మైసయ్య అన్నారు.చాలామంది గణతంత్ర దినోత్సవ నిర్వాహకులు అంబేద్కర్ చిత్రపటాన్ని విస్మరిస్తున్నారని అలాంటి వారిపై పోలీసు అధికారులు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య, ఏసు రాజు,సవరకు బయన్న పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి నిరు పేదలకు కొండంత అండ

▸ పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట, విశాల భారతి

సీఎం సహాయ నిధి నిరు పేదలకు కొండంత అండ అని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి వారు మాట్లాడారు. వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందించే సీఎం సహాయ నిధి నిధులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, కోసం పూర్తి భరోసా కల్పిస్తుందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరు పేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని తెలియజేశారు. నాలుగు లక్షల 30 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. చెక్కులు తీసుకున్న వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మేము రుణపడి ఉంటామని, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మాకు అందేలా కృషి చేసిన పటేల్ రమేష్ రెడ్డికి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రామ్మూర్తి, గట్టు శ్రీను, వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, అరవింద్ రెడ్డి, ధరావత్ వెంకన్న నాయక్, కరుణాకర్, తండు శ్రీను, దేవేందర్, బైరబోయిన శ్రీనివాస్, యాట వెంకన్న, యాట ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
20.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## ఈనెల 20న ఉచిత కంటి వైద్య శిబిరం



**ఆమనగల్లు, విశాలభారతి :**
ఈనెల 20న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, పి ఆర్ ఓ పాషా తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రజలను కోరారు. ఈ శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు రేషన్ కార్డు తీసుకుని రావాలని క్లబ్ పిఆర్ఓ పాషా కోరారు.




## నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

- రూ.3,00,000ల రూపాయలతో నిర్మాణం పూర్తిచేసిన మినరల్ వాటర్ ప్లాంట్
- పేదలకు శుద్ధ జలాలు అందించడమే లక్ష్యం
- సుంకిరెడ్డి

**ఆమనగల్లు, విశాల భారతి :**
శుద్ధ జలాలతో ఆరోగ్య పరిరక్షణ సాధ్యమని నిరుపేదలకు శుద్ధ జలాలు అందించి వారి ఆరోగ్యాలు పరిరక్షించడమే ధ్యేయమని టాస్క్ సి.ఓ.ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చెప్పారు. వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో ఇటీవల సుంకిరెడ్డి రాఘవెందర్ రెడ్డి పర్యటించిన సమయంలో కుప్పగండ్ల గ్రామస్తులు గత కొన్ని రోజులుగా తీవ్ర త్రాగు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని స్పందించి మినరల్ నీటి శుద్ధి కేంద్రానికి కు హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఆదివారం తన సొంత నిధులతో ఐక్యత ఫౌండేషన్ ద్వారా దాదాపు రూ.3,00,000లతో నిర్మాణం పూర్తిచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించి గ్రామస్తులకు ఉచిత త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా టాస్క్ సి. ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కుప్పగండ్ల గ్రామంలో పర్యటించడం ఆనందంగా ఉందని, గ్రామంలో ఎప్పుడు ఏ సమస్య ఉన్న ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,గ్రామంలో ఎప్పుడు రూ.3,00,000ల తో నిర్మాణం పూర్తిచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ మనం త్రాగే నీరు సురక్షితంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రజల ఎవ్వరు కూడా త్రాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడొద్దని నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి సురక్షిత మంచి నీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని, యువత స్వయం ఉపాధిలో రాణిస్తూ నిరుపేదలకు సేవలందించడంలో ముందుండలన్నారు. గ్రామస్తులు స్థానిక నాయకులు మాట్లాడుతూ... కుప్పగండ్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందించి పదిహేను రోజులలో వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి మా సమస్యను తీర్చిన సుంకిరెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తలసాని వెంకట్ రెడ్డి, కుప్పగండ్ల యువ నాయకుడు మొక్తాల రమేష్, దామోదర్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, శ్రీను సాగర్, రమేష్ యాదవ్, కుమ్మరి రమేష్, ప్రభాకర్ సాగర్, శివరాజ్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీధర్, గోరటి జంగయ్య, గణేష్, కృష్ణ, బాలరాజు, మురళీ యాదవ్, ఫిషరీస్ చైర్మన్ మహేష్ ముదిరాజ్, గ్రామస్తులు , యువకులు, తదితరులు పాల్గొన్నారు.







## విశాలభారతి క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే, మల్లాపూర్ కార్పొరేటర్

**కాప్రా, విశాలభారతి**
జర్నలిజంలో కొత్త ఒరవడి సృష్టిస్తూ అశేష ప్రజానీకం ఆదరణ పొందిన విశాలభారతి దినపత్రిక ను ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ లు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు రాజకీయ వత్తిలంకు లొంగకుండా ప్రజల పక్షం వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసుదేవ్ గౌడ్ కాప్రా డివిజన్ రిపోర్టర్ జయరాజ్ , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేష్, పాండు ప్రవీణ్,శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

- ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**సూర్యాపేట, విశాలభారతి**
ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రం లోని కొత్త బస్టాండ్ వద్ద ట్రిపుల్ రైడింగ్ పై ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్ వల్ల జరిగే ప్రమాదల గురించి వాహన చోదుకులకు వివరించారు. త్రిపుల్ రైడింగ్ చెయ్యడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, దీనిని కట్టడి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. యువత లక్ష్య సాధన వైపు గురి ఉండాలని సూచించారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు, పాదాచారులు నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**బాల్కొండ, విశాల భారతి**
భీమ్‌గల్ మండలం దేవన్ పల్లి, కారేపల్లి గ్రామాల్లో రాష్ట్ర సహకార సంస్థల చైర్మన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంజురైన చెక్కులను బొడ్డు సదానంద,బాధవత్ నీలాబాయికి అందజేశారు.ఈ సందర్భంగా మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాధవత్ గోపాల్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు ,బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు.ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు,ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మాలవత్ రాములు నాయక్, గ్రామ అధ్యక్షులుఎ మాలవత్ రమేష్, బీసీ సెల్ బోండ్ల గంగాధర్,విడిసి బొడ్డు చిన్న గంగారం,చిన్నయ్య, లింబాద్రి, వంజరి రమేష్,శంకర్,ధర్సింగ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## టీయూడబ్ల్యూజే143 జిల్లా ఉపాధ్యక్షుడిగా పోలగోని లక్ష్మీకాంత్

**నల్గొండ, విశాల భారతి**
టీయూడబ్ల్యూజే 143 నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడుగా పోలగోని లక్ష్మీకాంత్ ని నియమిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ తెలిపారు. ఆదివారం నల్లగొండ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీకాంత్ కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గట్టుప్పల్ ఆంధ్రజ్యోతి విలేఖరిగా పనిచేస్తున్న లక్ష్మీకాంత్ అనుభవాన్ని సంఘం బలోపేతానికి వినియోగించుకోవాలని ఉపాధ్యక్షునిగా నియమించినట్లు ఆయన తెలిపారు. నల్లగొండ జిల్లాలో యూనియన్ బలోపేతానికి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలగోని లక్ష్మీకాంత్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంతో పాటు నల్లగొండ జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతోపాటు సంఘం బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో రాంప్రసాద్,శివ ,సల్వాది జానీ, దండెంపల్లి రవికుమార్ గౌడ్ ,సీనియర్ జర్నలిస్టులు కోడి రాములు, కుంభం ఇంద్రసేనారెడ్డి, మేడి అశోక్, జీడిమడ్ల బాబు, రెడ్డిమల్ల వెంకట్, జిట్టగోని వెంకటేష్,దుబ్బ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## మెండోరా మండల కేంద్రంలో పర్యటించిన ముత్యాల సునీల్

**బాల్కొండ, విశాల భారతి**
బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆదివారం మెండోరా మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా అసంపూర్తిగా మిగిలిపోయిన మండల కేంద్రం మధ్యలో నుండి వెళ్తున్న ఆర్ అండ్ బి రోడ్డును, రోడ్డు పక్కన డ్రైనేజీ నిర్మాణాలను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి సంబంధిత కాంట్రాక్టర్ కు పనులు పూర్తి చేయాలని కోరారు. అలాగే గ్రామంలోని అంతర్గత సీసీరోడ్లు, డ్రైనేజీలను, వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఒక హైమాస్ట్ లైటు, గ్రామంలో మరో హైమాస్ట్ లైటు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే మార్కెట్ వద్ద సీసీని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలతో మాట్లాడి ఇతర సమస్యలు తెలుసుకొని వీలైనన్ని పనులు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## భారత స్వాతంత్ర సంగ్రామ ఉద్యమ ఆకాంక్షల ఫలితమే భారత రాజ్యాంగం

- భారత రాజ్యాంగ పూర్తిస్థాయి అమలు కోసం పోరాటం చేద్దాం.
- ప్రొఫెసర్ కోదండరాం

**సూర్యాపేట, విశాలభారతి**




భారత స్వాతంత్ర సంగ్రామ ఆకాంక్షల ప్రతిబింబమే భారత రాజ్యాంగం అని, భారత రాజ్యాంగ పూర్తిస్థాయి అమలు కోసం మరో పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలంగాణ జన సమితి అధ్యక్షులు శాసన మండల సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సూర్యాపేట పౌర ప్రజాస్వామిక వేదిక నిర్వహించిన 75 ఏళ్ల భారత రాజ్యాంగం గమ్యం,గమనం సెమినార్ లో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేస్తూ భారత రాజ్యాంగం ప్రతి ఆర్టికలు ఎంతో శాస్త్రీయంగా ఎంతో మేధోమదణంతో చర్చలు జరిపి తయారు చేసుకున్నదని ఆయన అన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం అందుబాటులోకి తేవడం కొరకు ఇచ్చిన ఒక అల్టిమేటమే భారత రాజ్యాంగమని అన్నారు. కొంత మందికి ఈ రాజ్యాంగం జీవన ఆధార గ్రంథమైతే అవినీతి పాలకులకు ఇది ప్రతిబం దకంగా మారిందని, అందుకనే ఈ అవినీతి పాలకులు రాజ్యాంగం మార్చటానికి కుట్రలు పన్ను తున్నారని విమర్శించారు .భారత రాజ్యాంగం జీవించే హక్కుతో పాటు అన్ని రకాల స్వేచ్ఛను రాజకీయ ఆర్థిక సమానత్వాన్ని వాగ్దానం చేసిందని, ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని పిలుపునిచ్చారు. మరొక వక్త సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ ఒక్కరికి సంబంధించిన వ్యక్తి కాదని, భారత దేశ చారిత్రక పరిణామాలను వివిధ రకాల వ్యవస్థలను అధ్యయనం చేసి భారత ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా రూపొందించబడినటువంటి భారత రాజ్యాంగం నిర్మించారని అన్నారు . అన్ని సెక్షన్ల ప్రజానీకం అనుభవిస్తున్న ఓటు హక్కు అనేది అంబేద్కర్ ఎంతో సాహసంతో కొట్లాడి రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి అంశమని ఎవరు మర్చిపోకూడదని అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన ఆర్టికల్ 3 మూలంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మర్చిపోరాదని తెలిపారు. మండల్ కమిషన్ లాంటి కమిషన్లను ఏర్పాటు చేసుకునే అవకాశం రాజ్యాంగం కల్పించింది కాబట్టి ఈరోజు బీసీ రిజర్వేషన్లు ఈమేర కన్నా అమలవుతున్నాయని ఆయన అన్నారు. భారత ప్రజలకు ప్రధానంగా అణగారిన వర్గాలకు దేశ ఆర్థకాభివృద్ధికి భద్రతకు భారత రాజ్యాంగం పెద్ద రక్షణ కవచమని తెలిపారు. మరొక వక్త నల్సార్ న్యాయ శాస్త్ర ఆచార్యులు మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ రాజ్యాంగం కంటే ముందు ఉన్న అన్ని శాస్త్రాలు కులాన్ని మతాన్ని ప్రజలను వేరు చేసినట్టుగా ఉన్నాయని, భారత రాజ్యాంగం మాత్రమే ప్రజలందరూ ఒకటేనని సమానత్వమే లక్ష్యమని భారత రాజ్యాంగ పీఠిక ద్వారా ప్రకటించడమే గొప్ప విప్లవం అన్నారు. భారత రాజ్యాంగాన్ని యధాతథంగా నిజాయితీతో అమలు చేస్తే దేశంలో ఉన్నటువంటి అన్ని అంతరాలు తొలగిపోతాయని, ప్రజల మధ్య లౌకిక, సౌభాతృ త్వ ,సామాజిక ,ఆర్థిక రాజకీయ సమానత్వం ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ మాట్లాడుతూ రానున్న కాలంలో ఈ సాంప్రదాయక రాజకీయ పార్టీల ఓటు బ్యాంకు మేనిఫెస్టోలను కాలనీ రాజ్యాంగం అమలు అనే ఒక ఏకైక మేనిఫెస్టో తోటే తెలంగాణ కానీ ఇతర జాతీయ రాజకీయాలు కానీ కొనసాగాల్సిన అవసరం ఉందని, దాని ద్వారా మాత్రమే అవినీతి రహిత పాలనతో కూడుకున్న భారతదేశాన్ని నిర్మించవచ్చని అన్నారు. ఈ సమావేశానికి తండు నాగరాజు గౌడ్, కిరణ్ ముదిరాజ్, చంద్రకాంత్, మచ్చలకు గోపి అధ్యక్షుడు వర్గంగా వ్యవహరించారు. ఇంకా ఈ సెమినార్లో పెద్ద ఎత్తున యువత విద్యావంతులు డాక్టర్లు న్యాయవాదులు పాల్గొన్నారు.



## వరుణ్‌తేజ్ హారర్ కామెడీ చిత్రం

యువ హీరో వరుణ్‌తేజ్ కొత్త చిత్రాన్ని ప్రకటించారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు నిర్మించబోతున్న ఈ సినిమాకు మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తారు. ఆదివారం వరుణ్‌తేజ్ పుట్టిన రోజు సందర్భంగా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫైర్ డ్రాగన్ లోగోతో, అక్షరాలతో పోస్టర్ ఆసక్తి నిరేకెత్తించేలా ఉంది. 'వెన్ హాంటింగ్ టర్న్స్ హిలారియస్' అనే ట్యాగ్‌లైన్ కథాంశం గురించి తెలియజేస్తున్నది. ఇండోకొరియన్ హారర్ కామెడీ జోనర్‌లో అడ్వెంచరస్ కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నారు. మార్చిలో సెట్స్‌మీదకు వెళ్లనున్న ఈ సినిమాకు తమన్ సంగీతాన్నందించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడిస్తారు.

# స్కూల్ టీచర్‌పై నాకు క్రష్ ఉండేది



నటి మీనాక్షి చౌదరి ఈ మధ్య వరుసగా హిట్లు అందుకుంటుంది. గతేడాది విజయ్ గోట్, లక్కీ భాస్కర్‌తో హిట్లు అందుకున్న ఈ భామ తాజాగా సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమాను అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా మూవీ సక్సెస్‌కి సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహించింది చిత్రయూనిట్.అయితే ఈ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. తనకు స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని చెప్పకొచ్చింది. మనందరికీ స్కూల్ లేదా కాలేజీ టైంలో క్రష్ ఉంటుందని.. ఇది అబ్బాయిలకే కాదు అమ్మాయిలకు కూడా ఇలా ఉంటుంది. నాకు కూడా నా స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని అతడంటే చాలా ఇష్టమని మీనాక్షి తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

: మీనాక్షి చౌదరి



## ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ 'ప్రేమంటే'

ప్రియదర్శి, ఆనంది జంటగా నటిస్తున్న 'ప్రేమంటే' చిత్రం శనివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ సినిమా ద్వారా నవనీత్ శ్రీరామ్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ప్రముఖ యాంకర్ సుమ కీలక పాత్రను పోషిస్తున్నది. శ్రీవెంకటేశ్వర సినిమాస్ పతాకంపై జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌పై 'థ్రిల్లూ ప్రాప్తిరస్తు' అనే ట్యాగ్‌లైన్ ఆసక్తిని పెంచుతున్నది. ముహూర్తపు సన్నివేశానికి హీరో రానా క్లాప్‌నివ్వగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కెమెరా స్విఛాన్ చేశారు. 'ఆహ్లాదభరితమైన ప్రేమకథగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నాం. చక్కటి వినోదంతో ఆకట్టుకుంటుంది. ప్రియదర్శి పాత్ర వైవిధ్యంగా ఉంటుంది' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: విశ్వనాథ్ రెడ్డి, సంగీతం: లియోన్ జేమ్స్, రచన-దర్శకత్వం: నవనీత్ శ్రీరామ్.

## కోపంగా చూడకే..




యువ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రూబా'. విశ్వకరుణ్ దర్శకుడు. శివమ్ సెల్యూలాయిడ్స్, సారెగమ మ్యూజిక్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రుక్సర్ థిల్లాన్ కథానాయిక. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌కు శ్రీకారం చుట్టారు. 'అగ్గిపుల్లె..' అనే తొలి గీతాన్ని ఇటీవల విడుదల చేశారు.'అగ్గిపుల్లె అలా గీసినట్టు, కోపంగా చూడకే కొట్టినట్టు, గాలి దుమారమే రేగినట్టు..' అంటూ చక్కటి మెలోడీతో ఈ పాట సాగింది. సామ్ సీఎస్ ఈ గీతానికి స్వరాల్ని అందించారు. లవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, 'క' తర్వాత కిరణ్ అబ్బవరం నుంచి వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలేర్పడ్డాయని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సామ్ సీఎస్, ప్రొడక్షన్ డిజైనర్: సుధీర్, నిర్మాతలు: రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ, రచన-దర్శకత్వం: విశ్వకరుణ్.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.